# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 17 | జనవరి | 2025 | పేజీలు : 15




## వైభవోపేతంగా పుష్పయాగ మహోత్సవం

సప్తవర్ణాల ఏకాంత సేవలో భద్రకాళి సమేత వీరభద్రుడు

నేడు త్రిశూల స్నానం, రేపు అగ్ని గుండాలు

2 లో



# ఎంత పైశాచికం



కోడలి ని దారుణంగా చంపేశారు

హత్య చేసి ఇంటి ఆవరణలో పూడ్చి పెట్టారు

పూడ్చిన బొందపైనే కట్టెల పొయ్యి పెట్టి పిండివంటలు

పైశాచికానందాన్ని పొందిన కుటుంబ సభ్యులు

గురువారం వెలుగులోకి వచ్చిన ఘటన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 16,మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ లో దారుణం చోటు చేసుకుంది. భర్త, అత్తమామ, ఆడపడుచూ హత్య చేసి ఇంటి ఆవరణలో పూడ్చి పెట్టారు. అంతేగాదు శవాన్ని పూడ్చిన బొందపైనే కట్టెల పొయ్యి పెట్టి పిండి వంటలు చేసి పైశాచికాన్ని

మిగతా 2లో..



# ప్రజా ప్రభుత్వ వారధి 'సూర్య' దినపత్రిక

## జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 16,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజాప్రభుత్వ వారధి సూర్య దినపత్రిక ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం లో తనదైన శైలిలో ప్రజలకు, ప్రభుత్వ యంత్రాం గానికి చేరువయిందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయం లో2025 సూర్య దినపత్రిక వార్షిక క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు.సూర్య దిన పత్రిక ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం వార్తా కథనాలు ప్రచురిస్తూ

మిగతా 2లో..

## కారు బోల్తా..

ఎస్ఐకి తప్పిన ప్రమాదం

5 లో



## మినీ మేడారం జాతర ఏర్పాట్లను

# త్వరితగతిన పూర్తి చేయాలి

### పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్

తాడ్వాయి జనవరి 16మేజర్ న్యూస్ సూర్య: ఫిబ్రవరి 12 నుండి 15వ తేదీ వరకు జరిగే మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులకు కల్పించవలసిన సౌకర్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. గురువారం తాడ్వాయి మండలం లోని మేడారంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా పర్యటించి క్యూలైన్, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలు, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ మేడారం జాతరను పురస్కరించుకొని ప్రతిరోజు వేలాది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుంటున్నారని,

మిగతా 2లో..





## వైభవోపేతంగా పుష్పయాగ మహోత్సవం

భీమదేవరపల్లి, జనవరి 16(మేజర్ న్యూస్ సూర్య): కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారికి పుష్పయాగం అత్యంత వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శాస్త్రోక్తంగా పుష్ప యాగాన్ని నిర్వహించారు. స్వామివారి ఆలయం ప్రాకారంలో గల మండపంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి పుష్పయాగ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు, ఆభరణాలతో అలంకరించి వేదమంత్రాల నడుమ తొమ్మిది రకాల పుష్పాలతో కైంకర్యం చేశారు. చామంతి, సంపంగి, మల్లె, తులసి, బిల్వం, నూరు వరహాలు, రోజా, మొల్లలు, కనకాంబరం పత్రాలతో స్వామి అమ్మవార్లను అర్చించారు. తదుపరి సప్తవర్ణాల ఏకాంత సేవ నిర్వహించారు. పుష్పయాగానికి క్వింటన్నర పుష్పాలు, పత్రాలను ఉపయోగించారు. వీరభద్ర స్వామి నాగవెల్లి, పుష్పయాగ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. కాగా నేడు త్రిశూల స్నాన ఘట్టాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జాతర చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఈవో కిషన్ రావు, ఆలయ అర్చకులు రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, వినయ్ శర్మ, వీరభద్రయ్య, భక్తులు పాల్గొన్నారు.



# ఎంత పైశాచికం

మొదటి పేజీ తరువాయి..

ప్రదర్శించారు. ఈ దారుణ ఘటన మహబూబాబాద్ లోని సిగ్నల్ కాలనీలో జరిగిన ఈ ఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సిగ్నల్ తండాలోని భూపతి అంజయ్య ఇంటిలో కొన్ని నెలలుగా కాటి గోపి అతని భార్య నాగమణి, తల్లిదండ్రులు లక్ష్మి,రాములు, ఆడపడుచు దుర్గ, బావ మహేందర్ తో కలిసి ఉంటున్నాడు. గోపి-నాగమణి దంపతులకు ఇద్దరు కుమారులు. కూలీ పనులతో పాటు యాచక వృత్తిలో ఉన్నారు. నాగమణిని కొన్ని నెలలుగా భర్త గోపి వేధింపులకు గురి చేస్తున్నాడు. ఈక్రమంలోనే భర్త గోపి తల్లిదండ్రులు, ఆడపడుచు, బావతో కలిసి భార్యను ఈనెల 13న హత్య చేసినట్లుగా తెలుస్తోంది. హత్య అనంతరం ఇంటి ఆవరణలోనే





నాగమణి మృతదేహాన్ని బొందపెట్టి ఆ రాత్రే ఇంటి తాళం వేసి కుటుంబ సభ్యులంతా పరారయ్యారు. ఈనెల 13న ఇంటి నుంచి అరుపులు కేకలు వినిపించడంతో స్థానికులు ఇంటి యజమానికి భూపతి అంజయ్యకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం అంజయ్య ఇంటి వద్దకు చేరుకుని పరిశీలిస్తుండగా గోతి తీసిన ఆనవాళ్లు కనిపించడంతో స్థానికులతో కలిసి పరిశీలించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మహబూబాబాద్ టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ కానిస్టేబుళ్లు, క్లూస్ టీంతో కలిసి పరిశీలించారు. నాగమణిని హత్య చేసి ఇంటి పక్కనే పూడ్చివేసి.. బొందపెట్టిన స్థలంలోనే పొయ్యి ఏర్పాటు చేసినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. నాగమణి హత్యకు కారణాలేంటి..? ఎన్ని రోజుల క్రితం హత్య జరిగిందనే అంశాలపై పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. ఈఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.

# ప్రజా ప్రభుత్వ వారధి సూర్య దినపత్రిక

మొదటి పేజీ తరువాయి..

నిజాలను నిర్భయంగా వాస్తవాలను వెలుగులోకి తీసు కొస్తుందని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తుందన్నారుఈ కార్యక్రమం లో టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, సూర్య దినపత్రిక జిల్లాస్టాఫర్ సత్తార్ పాషా, సూర్య దినపత్రిక విలేకరులు కురవి రిపోర్టర్ శ్రీశైలం,నెల్లికుదురు రిపోర్టర్ నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మినీ మేడారం జాతర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంలో పారిశుద్ధ్యం లోపించకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రపరచాలని సూచించారు. భక్తులు క్యూ లైన్ లో గద్దెల ప్రాంతానికి వెళ్తున్న సమయంలో తోపులాట జరగకుండా చూసుకోవాలని, అక్కడ త్రాగునీటి ఏర్పాటు చేయాలని, గద్దెల ప్రాంతం తో పాటు పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత



అధికారులను ఆదేశించారు. జంపన్న వాగు ప్రాంతంలో పుణ్య స్థానాలు ఆచరించిన అనంతరం మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక



గదులను ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ శుభ్రమైన మంచి నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని దీనిని దృష్టిలో ఉంచుకొని అన్ని



శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపి డి ఓ సుమన వాణి, దేవాదాయ శాఖ సిబ్బంది,పంచాయితి కార్యదర్శి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి ని దర్శించుకున్న వేలేరు మండల మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్



హనుమకొండ ప్రతినిధి జనవరి 13 సూర్య న్యూస్ : కొత్తకొండలో కొలువుదీరిన వీరభద్ర స్వామి ఆలయంలో ఉపసర్పంచ్ దంపతులు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేసారు . ఆ వీరభద్రుడిని దర్శించుకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆ భగవంతుడుని కోరుకున్నారు. సద్దాం హుస్సేన్ ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , రవాణా శాఖ మంత్రి పొన్నంప్రభాకర్ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ,వరంగల్ ఎంపీ కడియం కావ్య చొరవతో దేవాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగిందని, వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో ప్రధాన అర్చకులు వినయ్ శర్మ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి సర్వేను పరిశీలించిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



నర్సింహుల పేట జనవరి 16 సూర్యా మేజర్ న్యూస్: క్షేత్రస్థాయి సర్వేను పరిశీలిస్తున్న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు1, రైతు భరోసా.2, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.3, కొత్త రేషన్ కార్డులు.4, ఇందిరమ్మ ఇల్లు అర్హులకు అందాలని గొప్ప ఉద్దేశంతో జనవరి 16 నుండి 19 వరకు ఈ క్షేత్రస్థాయి పరిశీలన జనవరి 21 నుండి 24 వరకు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేయబడును.అందులో భాగంగా మొదటి రోజున క్షేత్రస్థాయి పరిశీలనలో నర్సింహుల పేట మండల కేంద్రంతోపాటు ముంగిమడుగు గ్రామాలలో సర్వే నిర్వహిస్తుండగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో యాకయ్య, ఏవో వినయ్ కుమార్, ఆర్ ఐ అఖిల్, ఏ ఈ ఓ బాబు ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం

### రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

### ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్



ఏటూరునాగారం. జనవరి 16మేజర్ న్యూస్ సూర్య : రోడ్డు ప్రమాదాల ను నివారించడంలో ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారుమండల కేంద్రంలో గురువారం బస్టాండ్ ఆవరణలో వాహనదారు లకు ప్రయాణికులకు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడు తూ. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల భారీ నుండి తమను తాము రక్షించుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన డ్రైవింగ్ ఎవరు కూడా చేయకూడదని. వాహనాలను ఓవర్టేక్ చేయకుండా నిదానమే ప్రధానం.. నిబంధనలు పాటించాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు వాహనదారులు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు

## కోటగుళ్ళ లో భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి ప్రత్యేక పూజలు



గణపురం రూరల్, జనవరి 16 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురు వారం భూపాలపల్లి ఎస్ఐ మచ్చ సాంబమూర్తి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆయనను సాదరంగా ఆహ్వానించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నాగరాజు ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.





## సూర్య దినపత్రిక క్యాలండర్ ను ఆవిష్కరించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య

జఫర్ గడ్, జనవరి 16 మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లె విధంగా ఆ సమస్యలను ఎప్పటికప్పుడు పత్రికలో వార్తలుగా ప్రచురిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న సూర్య దినపత్రిక ప్రజల,పాఠకుల మన్ననలు పొందుతుందని స్టేషన్గన్పూర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య అన్నారు. గురువారం సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్ ను అవిష్కరంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణాల్లో వార్తలు చేరవేస్తూ ప్రజలను చైతన్య పరిచే విధంగా సంచలన కథనాలు ప్రచురిస్తూ సూర్య దినపత్రిక సమాజంలో ముందుకు సాగుతుందన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ సమాజంలో జరిగే అన్యాయాలను ఎత్తి చూపే విధంగా సూర్య దినపత్రిక పని చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మంచాల అనిల్, పెల్లి యాదగిరి, తిప్పర బోయిన కృష్ణ, మామిడి సీనయ్య, పొట్టపురి సారంగం, ఎండి ఉమెర్, మంద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణదారులకు నాణ్యమైన సిమెంట్ అందించడమే అదాని సిమెంట్స్ లక్ష్యం



పర్వతగిరి (జనవరి 16) సూర్య న్యూస్: నిర్మాణదారులకు అన్ని రకాల ఉత్పత్తులతో మార్కెట్లో ముందుకు దూసుకెళ్తున్న ఏకైక గ్రూపు ఆదాని సిమెంట్ గ్రూప్ అని ఆదాని సిమెంట్స్ సౌత్ హెడ్ పంకజ్ తెలిపారు. గురువారం వరంగల్ కేంద్రంలోని గ్రాండ్ గాయత్రి హోటల్ నందు నూతన ఎంప్లాయిస్ రిక్రూట్మెంట్ నిర్వహిస్తున్న సందర్భంగా డీలర్స్ తో మాట్లాడారు. నిర్మాణదారులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన సిమెంటును అందించడమే తమ ఉద్దేశం అని అన్నారు .దేశంలోనే నిర్మాణరంగంలో సిమెంట్ ఉత్పత్తి నందు రెండవ స్థానంలో ఆదాని సిమెంట్స్ ఉందని అన్నారు. రాబోయే రోజులలో నిర్మాణదారులకు ఉపయోగపడే అనేక రకాల ప్రొడకట్స్ తో మార్కెట్లోకి రాబోతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ అంబుజా డీలర్స్ గురు ఏజెన్సీస్ ప్రొప్రైటర్ రమేష్ కేసముద్రం డీలర్ లక్ష్మీ ఐరన్ కృష్ణారెడ్డి పర్వతగిరి సత్యసాయి ట్రేడర్స్ ప్రోపరేటర్ చిదురాల వేణుగోపాల్ వారిని శాలువాతో సన్మానించి బొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మార్కెటింగ్ హెడ్ చందన్ కపూర్ వరంగల్ సేల్స్ ఆఫీసర్ సత్యం టెక్నికల్ ఆఫీసర్ శివ తదితరులు పాల్గొన్నారు

## నకిలీ మీసేవ వెబ్ సైట్ పట్ల జాగ్రత్త

### జిల్లా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సమాజి దేవేందర్



ములుగు, సూర్యప్రతినిధి జనవరి 16 (మేజర్ న్యూస్): ప్రభుత్వం కొత్త మీసేవ సెంటర్లను ఏర్పాటు చేయ బోతుందని, అందుకు మీసేవ వెబ్ సైట్ లింక్ ద్వారా నమోదు చేసుకో వాలని వస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే మీసేవ సెంటర్ నిర్వాహణ కోసం దరఖాస్తు చేసుకో వాల్సిందిగా సందేశం పంపుతూ మోసగాళ్లు నకిలీ మీసేవ పోర్టల్ ను కూడా రూపొందించారని తెలిపారు. ఆ పోర్టల్ లో నమోదు చేసుకో వాల్సిందిగా సందేశం పంపుతున్నారని, ఈ విషయమై కేసు నమోదై దర్యాప్తు జరుగుతోందని, నకిలీ వెబ్ సైట్ ను బ్లాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ నకిలీ వెబ్ సైట్ కి ఎలాంటి వ్యక్తిగత సమాచారమూ ఇవ్వవద్దని, డబ్బులు చెల్లింపు చేసి మోసపోవద్దని ఆయన తెలిపారు.



## రహదారుల విస్తరణకు అనుమతులు ఇవ్వాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 16 మేజర్ న్యూస్: రహదారుల విస్తరణకు అవసరమైన అనుమతులను అటవీశాఖ మంజూరు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అటవీ అనుమతులు మంజూరుపై అటవీ, జాతీయ రహదారులు, ఆర్ అండ్, బి పంచాయితి రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలో పలు గ్రామాలకు మంజూరైన రహదారుల విస్తరణ, నూతన రహదారుల కు నిర్మాణాలకు అటవీ భూములు కేటాయింపుపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అటవీశాఖ మార్గదర్శకాల ప్రకారం నియోజక వర్గంలో మంజూరైన రహదారులు విస్తరణ, నూతన రహదారుల నిర్మాణానికి అటవీశాఖ భూములు కేటాయించాలని కోరారు. రహదారుల విస్తరణ ద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని, రహాదారుల విస్తరణ వల్ల అభివృద్ధితో పాటు ట్రాఫిక్ సమస్యలు తొలగి ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ఎంతగానే దోహదపడుతాయని తెలిపారు. ప్రకృతిని రక్షించే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ రహదారుల విస్తరణ పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎఫ్.ఓ నవీన్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, నేషనల్ హైవే ఈ ఈ మనోహర్, పంచాయితి రాజ్ ఈ ఈ వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి రాక



వరంగల్ ప్రతినిధి జనవరి16 మేజర్ న్యూస్ సూర్య : షెడ్యూల్ కులాల పరిరక్షణకు నియమించబడిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ నేడు (శుక్రవారం) వరంగల్ నగరానికి రానున్నారని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీలకు కల్పించిన హక్కులు, రక్షణ అమలు, బాధితుల కుటుంబానికి చెల్లించే బకాయిలపై కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మ. 2 గం.లకు సంబందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్థారని తదుపరి మీడియా ప్రతినిధులతో నిర్వహించే సమావేశం (ప్రెస్ మీట్ )లో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

## ఇంటి స్థల వివాదం... మనస్థాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య

చిట్యాల, జనవరి 16 మేజర్ న్యూస్: ఇంటి స్థల వివాదం లో మనస్థాపన చెందిన వృద్ధుడు పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ ఎంజీఎం ఆసుపత్రిలో గురువారం మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మూడు రోజుల క్రితం మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ గ్రామానికి చెందిన ఓర్సు రాజమల్లు(65) తన ఇంటి స్థలాన్ని తుమ్మల శ్రీను, సంపంగి కొమురయ్య కు విక్రయించాడు. తను శుద్ధి చేసుకున్న భూమి అని ఇట్టి భూమి విషయంలో గొడవ జరిగింది. తుమ్మల శ్రీను సంపంగి కొమురయ్య లు నీకు భూమి ఎక్కడిది అని తిట్టగా రాజమల్లు మనస్తాపం చెంది పురుగుల మందు త్రాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం స్థానిక సివిల్ హాస్పిటల్ కు తరలించగా పరిస్థితి విషమించడంతో ఎంజీఎం కు తరలించారు. చికిత్స పొందుతూ ఓర్సు రాజమల్లు ఎంజిఎం ఆసుపత్రి లో మృతి చెందాడు. మృతునికి భార్య కుమారుడు కూతురు ఉన్నారు. మృతుని కుమారుడు ఓర్సు బిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

# పథకాల అమలుకు పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

### క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే సరళిని పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### కుందూరుపల్లిలో సర్వే ప్రక్రియ పరిశీలన



గణపురం రూరల్, జనవరి 16 మేజర్ న్యూస్ సూర్య:పథకాల అమలుకు పకడ్బందీగా సర్వే నిర్వహించాలని క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే సరళిని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఆయన మండలంలోని కుందూరుపల్లి గ్రామంలో సర్వే ప్రక్రియను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు, ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే ప్రారంభం అయినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు.



ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసా సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ సిబ్బందిని అభినందించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొసం తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు.16 నుండి 20 వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. గణపురం మండలంలో 691 మంది నూతన రేషన్ కార్డుల కొరకు సమగ్ర కుటుంబ సర్వేలో నమోదు అయ్యారని తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, ఏఈఓ కళ్యాణ్, ఆర్ఐ రహ్మద్ పాషా, పంచాయితీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్, సర్వేయర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోద దేవి కళ్యాణం

జఫర్ గడ్, జనవరి 16 మేజర్ న్యూస్ సూర్య:శ్రీవేల్పూగొండ లక్ష్మి నరసింహ స్వామి జఫర్గడ్ గుట్ట కింద ఆలయంలో పూజారి కృష్ణ మాచారి ఆధ్వర్యంలో స్వామి అమ్మవారికి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరాల మధ్య చీరె నగలు అమ్మవారికి ధరించి గోడదేవి కళ్యాణం జరిపించారు.ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య మండలాధ్యక్షులు అంచురి యూగేందర్, కమల ఆర్యవైశ్య సంఘం జోన్ చైర్మన్ గందే సోమన్న సమత బజ్జూరి సుంతోష్, గందె మురళి రేవతి బెలడే సీత రామయ్య విజయ ఇమ్మడి మాదవి సారొజనా రాజు సుమ మాదవి ధనలక్ష్మి, స్వాతి, గీత, అనిత , స్వర్ణలత, శిరీష, అంకిత తదితరులు పాల్గొన్నారు





# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### వైద్యులు నిత్యం రోగులకు అందుబాటులో ఉండాలి

### ప్రతిరోజూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



పాలకుర్తి ,జనవరి 16 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేసి ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందేలా తగు ఏర్పాట్లు చేసిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఓపీ బ్లాక్ ను పరిశీలించి ఓపీ సేవలను మరింతగా పెంచాలన్నారు. ఓపీ, తదితర వివరాల రిజిస్టర్లును తనిఖీ చేసి, రిజిస్టర్లను సరైన విధంగా నిర్వహించాలన్నారు. రోగులకు వైద్యులు, నర్సులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. రోగులకు సక్రమంగా టెస్టులు నిర్వహించాలని, చికిత్స, మందులు సమయానుగుణంగా ఇవ్వాలని ఆదేశించారు. వైద్యులు, నర్సులు, సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అలసత్వం వహించరాదని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో సరిపడా అన్ని వసతులు, వైద్య పరికరాలు, ఔషధ నిల్వలు ఉండేలా సరి చూసుకోవాలన్నారు. అదే విధంగా ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్యం గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు వైద్యశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా, ఔషధాలు సక్రమంగా అందిస్తున్నారా అని ఆరా తీశారు. పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, మందులు సరిగా వేసుకోవాలని, జబ్బు పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని వెంటనే ఆసుపత్రికి వచ్చి సరైన టెస్టులు చేయించుకొని రోగానికి తగిన చికిత్స తీసుకోవాలని రోగులకు సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖ అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.








## మల్లిఖార్జున దేవస్థానంలో మహా సంప్రోక్షణ

ఐనవోలు,16జనవరి(మేజర్ న్యూస్ సూర్య): శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో 2025 సంవత్సరం జాతర ఉత్సవాల అనంతరం గురువారం ఆలయ అధికారులు,అర్చకులు మహా సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు.మొదటగా విఘ్నేశ్వరపూజ పుణ్యాహవాచనము ,సంప్రోక్షణ మహాన్యాసపూర్వక శతరుద్రాభిషేకములు,అన్నపూజ మహానివేదన నీరాజన మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ సమారాదన మహదాశీర్వచనము పండిత సన్మానములు చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర రావు,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్ ,ఐనవోలు మధుకర్ శర్మ,అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ, పాతర్లపాటి నరేష్ శర్మ,అర్చకులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు శ్వేతార్క గణపతి ఆలయంలో సంకటహర చతుర్థి పూజలు



వరంగల్ లీగల్: జనవరి 16 :మేజర్ న్యూస్ (సూర్య) సంకష్టహరచతుర్థి సందర్భంగా కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయంలోశుక్రవారం స్వామి వారికి విశేష పూజలు,అభిషేకాలు నిర్వహిస్తామని దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం స్వామివారికి పాలాభిషేకం అనంతరం 9 గంటలకు నిత్య సహస్రమోదక రుద్ర హవనము నిర్వహిస్తారని, సాయంత్రం 4 గంటలకు దూర్వా హవనము, అలాగే 6 గంటలకి విశేషంగా కనకాభిషేకము, పసుపు కుంకుమలతో అభిషేకము చేయడం జరుగుతుందని, అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను ఊరేగింపు నిర్వహిస్తారని, పూజలు తదితర వివరాలకై భక్తులు సెల్ ఫోన్ నెంబర్ 9347080055 లో సంప్రదించాలన్నారు.

## కారు బోల్తా..

## ఎస్ఐకి తప్పిన ప్రమాదం



భీమదేవరపల్లి, జనవరి 16(మేజర్ న్యూస్ సూర్య): టిప్పర్ ను తప్పించబోయి కారు బోల్తా పడింది. ఈ ప్రమాదం మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వరంగల్ మిల్స్ కాలనీ ఎస్ఐగా పనిచేస్తున్న సురేష్ కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో బందోబస్తు నిమిత్తం కారులో బయలుదేరారు. మార్గమధ్యంలో కొత్తపల్లి గ్రామ శివారులో టిప్పర్ ను తప్పించబోయి కారు బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న ఎస్సై సురేష్ సురక్షితంగా బయటపడ్డారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ముల్కనూర్ ఎస్సై సాయిబాబు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

## వ్యవసాయ ఆమోదయోగ్యమైన భూమికే రైతు భరోసా: ఆర్డిఓడిఎస్ వెంకన్న



జఫర్ గడ్, జనవరి 16 మేజర్ న్యూస్ (సూర్య): వ్యవసాయ ఆమోదగ్యమైన భూములకే రైతు భరోసా ప్రభుత్వం అందించాలని నిర్ణయించిందని ఆడియోస్ వెంకన్న అన్నారు. గురువారం మండలంలోని జఫర్గడ్, అలియాబాద్, ఏబి తండా, ఉప్పుగల్ ఉన్న వ్యవసాయానికి పనికిరాని కొండలు, రాళ్ల రప్పలు ఉన్న భూములను, వ్యవసాయ భూముల్లో ఉన్న పరిశ్రమలను గుర్తించినందుకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. ఈనెల 26 నుండి రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిన నేపథ్యంలో త్వరితగతన వ్యవసాయానికి ఆమోదయోగ్యం కానీ భూములను గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కరుణాకర్ రెడ్డి, ఆర్ ఐ అనిల్ బాబు, ఏ ఈ ఓ ప్రశాంత్, శిరీష సర్వేయర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ భూములు భద్రంగా లేవా.?

### ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

### పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్



నర్సంపేట,జనవరి 16, మేజర్ న్యూస్ (సూ ర్య): ప్రభుత్వ భూములు భద్రంగా లేవని, అట్టి భూములను పరిరక్షించాలని నర్సంపేట ఆర్డీవో ఉమారాణికి ,ఎమ్మార్వో రాజేష్ ను కలిసి వినతి పత్రాన్ని అందించిన నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ .ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణానికి చెందిన దొమ్మటి సత్యం అనే వ్యక్తి ఎన్జీవోస్ కాలనీలో సర్వే నెంబర్ 111 లోని ప్రభుత్వ భూమి సుమారు 3 ఎకరాల నుండి 4 ఎకరాల ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకొని ఇంటితో పాటు కర్ర కోత మిల్లును ఏర్పాటు చేసుకుని చుట్టు ప్రహరీ గోడను నిర్మాణం చేసుకోవడం జరిగిందని అక్రమానికి గురైన ఆ ప్రభుత్వ భూమిని సర్వే చేయించాలి అన్నారు. అంతే కాకుండా మల్లంపల్లి రోడ్డులో అక్రమంగా నిర్మించిన సత్యం ఫంక్షన్ హల్, ఖానాపూర్ రోడ్డులో అక్రమంగా అనుమతులు లేకుండా నిర్మించిన ఫంక్షన్ హాల్ స్థలాలపై కూడా సర్వే చేయించాలి. అవి ప్రభుత్వ భూములను తేలితే అక్రమానికి గురైన ఆ ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని అన్నారు. స్వాధీనం చేసుకున్న భూములను ఇండ్లు లేని నిరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు నర్సంపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్.



## రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలన త్వరితగతన పూర్తి చేయాలి



జఫర్ గడ్, జనవరి 16 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలో రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారి అర్హతను క్షేత్రస్థాయిలో పరిశీలన త్వరితగతన పూర్తి చేయాలని జెడ్పీ సీఈవో మాధురీ షా అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాల యంలో రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన ను అధికారులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి దరఖాస్తుదారుల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా రేషన్కార్డులు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈనెల 26 నుంచి అర్హత కలిగిన కుటుంబాలకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత కార్డులను మంజూరు చేయనున్నారని దరఖాస్తులను పూర్తిగా పరిశీలించాక కులగణన సర్వే ఆధారంగా రేషన్‌కార్డులు లేని కుటుంబాల జాబితాను ఆయా జిల్లా కలెక్టర్లు పరిశీలన కోసం పంపుతారు. పాత విధానంలో ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్షన్నర, పట్టణ ప్రాంతంలో రూ.2లక్షల ఆదాయం ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ డిఎస్ వెంకన్న, మండల అభివృద్ధి అధికారి సుమన్, మండల ప్రత్యేక అధికారి రాధా కిషన్, ఆర్ ఐ అనిల్ బాబు, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరరావు, ఏవో కర్ణాకర్ రెడ్డి, ఏఈఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్నీఫర్ డాగ్ తో ముమ్మరంగా పోలీస్ తనిఖీలు



ఇది మామూలు డాగ్ కాదు

డ్రగ్స్ నీ పేలుడు పదార్థాలను పసిగడతాయి

నిత్యం విస్తృతంగా తనిఖీలు చేపడతాం

సీసీ కెమెరా ల పర్యవేక్షణలో నిత్యం నిఘా ఏర్పాటు కట్టుదిట్టం

యువత మత్తుకు బానిస కావద్దు

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష్యం

చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదు

ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్





ఏటూరునాగారం జనవరి 16.మేజర్ న్యూస్ సూర్య: గ్రామీణ అటవీ ప్రాంతాలలోనీ ఏటూరు నాగారం కేంద్రంగా గురు వారం ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ గారి ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ గారి ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు. ములుగు జిల్లా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం పోలీసుల లక్ష్యంగా ఏటూరు నాగారం మండల కేంద్రంలో గురు వారం స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నీఫర్ డాగ్. తొ బస్టాండు పరిసర ప్రాంతాలలో ఆర్టీసీ. ప్రైవేటు వాహనాలు. ఆటోలు కార్లు. ప్రతి వాహనం ను క్షుణ్ణంగా పరిశీలించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ. ప్రత్యేక శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ హత్యలు దోపిడీల చిక్కుముడులను విప్పడానికి గంజాయి డ్రగ్స్ ను . పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడం జరుగుతుందన్నారు . ఇవి మామూలు డాగ్స్ కాదు. పోలీసుల అవసరాలకు తగ్గట్టు వీటిని ఉపయోగించడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రతిరోజు మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. నిత్యం సిసి కెమెరాల పర్యవేక్షణలో నిఘా ఏర్పాటు చేసి కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ఎస్పీ గారి ముఖ్య ఉద్దేశమని . డ్రగ్స్ ను నిర్మూలించడం లక్ష్యంగా పోలీసుల ముఖ్య లక్ష్యం అన్నారు. గ్రామీణ ప్రాంత యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. మత్తుకు బానిస అవుతున్న యువతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ గంజాయి లాంటి మత్తు పదార్థాలు నిర్మూలించడంలో భాగస్వాములు కావాలని పోలీసు వారికి సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సివిల్. సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు వారధిగా నిలిచే పత్రిక సూర్య

### 2025 సూర్య దినపత్రిక

### క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మురళి నాయక్

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి

### డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్

### స్థానిక ఎస్ఐ చిర్ర రమేష్ బాబు





నెల్లికుదురు జనవరి16 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు వారధిగా నిలుస్తూన్నపత్రిక సూర్య దినపత్రిక ని మహబూబా బాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్ క్యాంపు కార్యాలయంలోఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, మండల కేంద్రంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులుగుగులోతు బాలాజీ నాయక్,స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబుచేతుల మీదుగా 2025నూతనసూర్య దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగావారు మాట్లాడు తూ 2025 సంవత్సరంలోసూర్య దిన పత్రికప్రజా సమస్యలపై కథనాలు ప్రచురిస్తూ ప్రభుత్వా నికి చేరవేస్తూఅధికారులకు అండగానిలవాలని వివిధ కథనాలు ప్రచురించాలనిసూర్య దిన పత్రిక యజమాన్యానికి పాఠకులకు పాత్రికేయులకు నూతన సంవత్సర





శుభాకాంక్షలు తెలిపారు.

# నేరేడుపల్లి గ్రామ మోపా కమిటీ అధ్యక్షులుగా సాధు సదయ్య ముదిరాజ్



### పుట్టే పిల్లవానికి పేరు చివరన ముదిరాజ్ అని పెట్టుకోవాలి

### పులి దేవేందర్ ముదిరాజ్

శాయంపేట, జనవరి 16, ( సూర్య న్యూస్ ): పల్లె పల్లెకు మోపా కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో జిల్లా నాయకులు కుక్కల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి మోపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ పల్లె పల్లెకు మోపా ను విస్తరించి ముదిరాజులలో విద్యా, ఉద్యోగ,సాధికారత గురించి అవగాహన కల్పించడం కోసం నేరేడుపల్లి గ్రామానికి రావాల్సి వచ్చిందని అన్నారు. ముదిరాజ్ కులంలో పుట్టిన పిల్లలకు పెట్టే పేరు చివరన ముదిరాజ్ అని పెట్టుకోవాలని సూచించారు. అలా పేరు చివర ముదిరాజ్ పెట్టుకోవడం వలన మనం ఎవరనేది అందరికీ తెలుస్తుందని అన్నారు. అనంతరం నేరేడుపల్లి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సాదు సదయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా గువ్వ విష్ణు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా గోపర బోయిన సుమన్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులుగా గోపర బోయిన రవి ముదిరాజ్, నిమ్మల సారయ్య ముదిరాజ్ లను ఎన్నుకున్నారు. ఎన్నిక కాబడిన కమిటీకి రాష్ట్ర కమిటీ సభ్యుల చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన మోపా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోపా రాష్ట్ర కార్యదర్శి మీరటి రాజు ముదిరాజ్, పొన్నం రాజు, హనుమకొండ జిల్లా నాయకులు ఆళ్ల నరేష్, కుక్కల శ్రీనివాస్, బయ్యా పైడి, ముదిరాజ్ నాయకులు గోపరబోయిన సూరయ్య, కుక్కల శ్రీనివాస్, గోపనబోయిన కొమురయ్య, రవి, సాదు మధు, కుక్కల రఘు, సదయ్య, గువ్వ విష్ణు, శంకర్, మొగిలి, రాజు, సుమన్, నిర్మల సదయ్య ముదిరాజులు పాల్గొన్నారు.



# చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### సాగు,త్రాగు నీటి అవసరాలను తీర్చాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### ఇరిగేషన్ అధికారులతో సమీక్ష

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 16 మేజర్ న్యూస్: నిర్దేశిత గడువులోగా పెండింగ్ పనులను పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్, లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో పెండింగ్ ఉన్న అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రైతులకు నిరంతరం సాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని కోరారు. ఎక్కడైనా పనుల ప్రగతిలో ఆటంకాలు ఉంటే వాటి పరిష్కారానికి అవసరమైన ఎస్టిమేషన్లు సిద్ధం చేసి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నీటి పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచి రైతులకు భరోసా కల్పించడంలో ప్రజా ప్రభుత్వం దృష్టి సారిస్తుందని తెలిపారు. అదేవిధంగా, ఎస్సారెస్పీ డీబీయం -38, 31-16 కాలువలతో పాటు అన్ని సాగునీటి కాలువలల్లో పేరుకుపోయిన సిల్ట్ ను తొలగించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.



## రైతు భరోసా విచారణ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్ దివాకర టిఎస్

తాడ్వాయి జనవరి 16మేజర్ న్యూస్ సూర్య: జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన ఆహార భద్రతా కార్డులు,ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రారంభం అయిం ది. గురువారం మేడారం గ్రామ పంచాయతి పరిధిలో జరుగు తున్న రైతు భరోసా విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసా సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ అభినందించారు.రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేయాలని గ్రామసభలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ దేవరాజ్,ఎంపీడీవో సుమనావాని, పంచాయతీ సెక్రెటరీ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి




### జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ ప్రతినిధి ,జనవరి 16, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్య లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. గురువారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో ఆర్ అండ్ బి, పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్య, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ కి తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. రోడ్డు సేఫ్టీకి తీసుకోనున్న ముందస్తు చర్యల వివరాలను గురించి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆర్అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్ధి చేయాలన్నారు. కడిపికొండ ఆర్ఓబి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టా లన్నారు. అదే విధంగా జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో గూడెప్పాడు వరకు కొనసాగుతున్న పనులను పూర్తి చేసేందుకు ఆర్ అండ్ బీ అధికారులు కృషి చేయాలన్నారు. కటాక్షపూర్ వద్ద పనులను త్వరితగతిన పూర్తి చేయాల న్నారు. ఇక వడ్డేపల్లి జంక్షన్ నుండి గోకుల్ నగర్ వరకు సిగ్నల్స్ పని చేసే విధంగా విద్యుత్ లైట్లు వెలిగే విధంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారుల శాఖ జంక్షన్ వరకు రోడ్డు పనులను పూర్తి చేయాలి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వడ్డేపల్లి చర్చి సిగ్నల్స్ పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యుత్తు లైట్లు వెలిగే విధంగా చర్యలు చేపట్టాలని, రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద చర్యలు చేపట్టాలని, తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాలంటీర్లు లను నియమించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టినట్టు తెలి



పారు. యువత ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, హెల్మెట్ తప్పని సరిగా ధరించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నా రు. రోజు రోజుకు వాహనాల వినయోగం పెరుగుతున్నందున అదే స్థాయిలో ట్రాఫిక్ పెరుగుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా, ప్రయాణిస్తే ఎదురయ్యే ప్రమాదల పట్ల సమాజంలో అవగాహన పెరగాలన్నారు. ట్రాఫిక్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ అంశాల పట్ల యువతలో చైతన్యం రావాలన్నారు. ప్రమాదాల బారిన పడిన వారిని గోల్డెన్ అవర్ గురించి తెలియాలన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ శాఖ రవాణ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాల న్నారు. రోడ్డు భద్రత నియమాలకు సంబంధించి అమలు చేయడంలో అన్ని శాఖల బాధ్యత ఉంటుందని, రోడ్లకు ఇరువైపులా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మున్సిపల్ శాఖ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. సమావేశంలో గ్రేటర్వరంగల్ నగరపాలక సంస్థ కమీషనర్ అశ్వినీ తానాజీ వాఖడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, అదనపు డి.సి.పి సలిమా, ఆర్అండ్బి ఇఇ సురేష్, ట్రాన్స్పోర్టు, ఆర్ అండ్ బి, పోలీసు శాఖల, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వేను నిర్వహించాలి



**సర్వే ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరించాలి**

**లబ్ధిదారుల ఎంపిక నిరంతరం జరిగే ప్రక్రియ**

**మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం**

**అర్హులు ఆందోళన చెందవద్దు**

**ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకం అందించే దిశగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోంది**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

దేవరుప్పుల, జనవరి 16 ,మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 26న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారులు పని చేస్తున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం జిల్లాలోని లింగాల ఘనపురం మండల పరిధిలో, దేవరుప్పుల మండలంలోని నిర్మాల గ్రామ పంచాయతీ పరిధిలో, పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో, అలాగే అదే మండలంలోని లక్ష్మీ నారాయణ పురం గ్రామంలో నేటి నుంచి నిర్వహిస్తోన్న నాలుగు సంక్షేమ పథకాల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సర్వే తీరును పరిశీలిస్తూ, ఇంట్లో సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు, ఏం జీవనం సాగిస్తారు, పొలం ఉందా,ఎన్ని ఎకరాలు ఉంది వంటి తదితర వివరాలను సేకరించారు. అలాగే ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలకు ప్రజలు దరఖాస్తు చేసుకోగా ఆ దరఖాస్తులను ప్రభుత్వం తెలిపిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే చేసి లబ్ధిదారులను గుర్తిస్తున్నా రని పేర్కొన్నారు.మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కాకపోతే విడతల వారీగా లబ్ధిదారులను గుర్తించడం జరుగు తుందన్నారు. అర్హులెవరు కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు. రేషన్ కార్డుల కొరకు పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల వార్షిక ఆదాయం, గ్రామీణ ప్రాంతాల్లో రూ. లక్షన్నర ఆదాయం కలిగి ఉండాలని, అలాగే మూడున్నర



ఎకరాల తడి, ఏడున్నర ఎకరాల ఖుష్కి భూమి ఉన్నవారు అర్హులని వివరించారు . అదే విధంగా ఈ సర్వే ప్రక్రియ ఈ నెల 20 వరకు కొనసాగుతుందని, కుటుంబాల సమగ్ర వివరాలను తెలుసుకొని ఆయా పత్రాలను పరిశీలించి, ఫార్మ్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, అయోమయానికి గురికాకుండా తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా పారదర్శకంగా అత్యంత జాగ్రత్తగా నిర్దేశిత గడువు లోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశీలనలో కలెక్టర్ వెంట డీఆర్డీఓ వసంత, తహసీల్దార్ లు రవీందర్, శ్రీనివాస్, మండల, గ్రామాల ప్రత్యేక అధికారులు, ఆయా మండలాల, గ్రామాల ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్ లు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




గణపురం,జనవరి16 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు గురువారం మండల కేంద్రంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 19 సంవత్సరాల తర్వాత విద్యార్థిని విద్యార్థులు ఒకచోట చేరి తాము చదువుకున్న రోజుల్లో అనుభవాల్ని నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకున్న రోజుల్లో ఉపాధ్యాయులతో ఉన్న సాన్నిహిత్యం,తోటి విద్యార్థులతో గడిపిన రోజులను గుర్తు చేసుకుంటూ తమ అనుభవాలను చేస్తున్న ఉద్యోగ, విధులను పరిచయం చేసుకున్నారు. భవిష్యత్తులో ఒకరికి ఒకరు అండదండగా ఉండాలని నిర్ణయించుకున్నారు19 సంవత్సరాల తర్వాత ఒకచోట కలవడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. చక్కటి క్రమశిక్షణతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ఆశీర్వదించారు.అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూటి రవి, ఉపాధ్యాయులు పోతర్ల సతీష్,బండ్ల రాజు,రహమద్ పాషా,బొమ్మ కోమల,సంజీవ్, పూర్వ విద్యార్థులు బొల్లం బిక్షపతి, తోట కిరణ్, దాసరి కిరణ్,చింతిరెడ్డి రామకృష్ణారెడ్డి,పల్లె నాగరాజు, పీరాల అశోక్,ఈరగోని తిరుపతి, పీరాల సతీష్,అన్న సతీష్,సోమ మమత,పోశాల మౌనిక,ఓరుగంటి మౌనిక,వైనాల నాగరాణి,జినుక రోజ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి పలువురి నాయకుల పరామర్శ



టేకుమట్ల జనవరి 16 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సంగి రవి తండ్రి సంగీరత్నం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న బహుజన సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్, బీఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ దూడపాక సుమన్, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మాదిగ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, ఎం ఆర్ పి ఎస్ టి ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ మృతుడి కుటుంబ సభ్యులను కలిసి సంగీ రత్నం పార్థివ దేహానికి పూలమాలవేసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా నాయకులు దూడపాక సుమన్, ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రాల తిరుపతి, వివిధ మండలాల బహుజన సమాజ్ పార్టీ మండల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన స్వర్ణలతకు సన్మానం



గీసుగొండ జనవరి 16 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని వంచనగిరి గ్రామానికి చెందిన కత్తెరశాల స్వర్ణలత ఫార్మసీ విభాగంలో డాక్టరేట్ పొందారు.' డిజైన్ సింథసిస్ ఆఫ్ న్యూ హిట్రో సైక్లిక్ కాంపౌండ్స్ ఆఫ్ యాంటీ క్యాన్సర్ యాక్టివిటీ 'అనే అంశంపై 6 సంవత్సరాల పాటు పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ సాధించారు.కేయూ ఫార్మసీ విభాగం ప్రొఫెసర్ డిఎన్ గాదె సమ్మయ్య పర్యవేక్షణలో స్వర్ణలత పరిశోధన పూర్తి చేశారు.ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 8 పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు,బంధువులు కత్తెరశాల స్వర్ణలతను అభినందించి,ఘనంగా సన్మానించారు.కత్తెరసాల చేరాలు, భాగ్యలక్ష్మి,బొల్లం కుమారస్వామి,నీల,బాలకృష్ణ,నందన్ మనుసాయి ,అద్వైత, ప్రొఫెసర్ కొమ్ముల శరత్,తోట సత్యనారాయణ, కుప్పాల భాస్కర్, సింగరపు గోపాల్,ఆరే శ్రీనివాస్,లావణ్య,గండ్రాతి వెంకటేశ్వర్లు,గాండ్ల రాజేష్ ,వేల్పుల రవికృష్ణ,జర్పుల రవి,కొండ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,కత్తిరిశాల రఘు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రేగొండ,జనవరి 16,మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రేగొండ విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం మరమ్మత్తులు చేపడుతున్నామని దీంతో నేడు తిరుమలగిరి, నారాయణపూర్, చెన్నాపురం గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు అలాగే రేగొండ, గడిపల్లి,రావులపల్లి,పెద్దంపల్లి గ్రామాలకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులు గమనించి అధికారులకు సహకరించాలని కోరారు.

## మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



గీసుగొండ జనవరి16 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన బండారి వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీ సరస్వతి శిశుమందిర్ 2004/05 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు మిత్రుని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ ఆపద వచ్చిన తాము అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దూపటి కళ్యాణి,అల్లాపురం కవిత,లడే సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి నాయకపోడు గట్టమ్మ తల్లి జాతరకు నిధులు కేటాయించాలి

**ఏటూరునాగారం ఐటిడిఎ పిఓ చిత్రమిశ్రా కి వినతి పత్రం**

**ఆదివాసీ నాయకపోడు ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్**

ఏటూరునాగారం. జనవరి 16మేజర్ న్యూస్ సూర్య: ఆదివాసి నాయకుడు ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో గురువారం రోజున ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా ని ఆదివాసి నాయకపోడ్ గట్టమ్మ పూజారులు దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసీ నాయకుడు ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ మాట్లాడుతూ శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతరను పురస్కరించుకొని ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద ఆదివాసి నాయకపోడు ఆచార సంస్కృతి సంప్రదాయములతో ప గిరిజన గట్టమ్మ తల్లి జాతర నిర్వహించబడుతుందని అన్నారు . ఫిబ్రవరిలో జరిగే మినీ గట్టమ్మ జాతరలో గిరిజన ఘట్టమ్మ దేవాలయానికి నిధులు కేటాయించాలని పిఓ ని కోరడం జరిగిందని అన్నారు . నెల రోజుల ముందే భక్తులు మినీ మేడారానికి పోటెత్తుతున్నారని అన్నారు కావున శానిటేషన్ కు సంబంధించి నిధులు వెంటనే కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు.

అదేవిధంగా మేడారం జాతర వారం ముందు శుద్ధి పండగ చేసి ఘట్టమ్మ తల్లికి రంగులు వేయడం జరుగుతుందని అన్నారు పూజారులకు భవన నిర్మాణాలు భక్తులకు వేచి ఉండడానికి గట్టమ్మ సత్రాలను ఏర్పాటు చేయాలని పిఓ గారిని కోరడం జరిగిందని అన్నారు. ఆదివాసీ నాయకపోడు గిరిజన సంప్రదాయాలతో కూడుకున్న లక్ష్మీ దేవర్ల నృత్యాలతో అంగరంగ వైభవంగా ఎదురు పిల్ల పండగ నిర్వహించడం జరుగుతుందని అన్నారు కావున ఎదురు పిల్ల పండగకు గిరిజన అభివృద్ధి నుండి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకుడు ఘట్టమ్మ పూజారులు కొత్త సదయ్య ఆకుల మొగిలి కొత్త లక్ష్మయ్య కొత్త రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కరించే తీరుతా

**ప్రతి కాలనీ అభివృద్ధికి అన్ని రకాల సహకారాలు కల్పిస్తాం**

**పనులను అసంపూర్తిగా ఉంచితే అధికారులను,**

**కాంట్రాక్టర్లను ఉపేక్షించేది లేదు**

**కడిపికొండ బ్రిడ్జి అధికారులతో**

**కలిసి పర్యవేక్షించిన ఎమ్మెల్యే నాయిని**



కాజీపేట, జనవరి 16, మేజర్ న్యూస్ సూర్య: ప్రజల మౌళిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలలో అధికారులు అలసత్వం వహిస్తే సాహించేది లేదని, ప్రతి కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా తొడ్పాటు అందిస్తానని వరంగల్ పశ్చిమ నియోజవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులతో కలిసి ఖాజీపేటలోని కడిపికొండ బ్రిడ్జి పరిశీలించారు.చాలా ఏళ్లుగా నిర్మాణం జరిగిన బ్రిడ్జ్ మరమ్మత్తులకు కావాల్సిన ప్రణాళికలను అధికారులు వెంటనే సిద్ధం చేయాలనీ అధికారులను ఆదేశించారు. మంజూరు చేసిన పనులపై కాంట్రాక్టర్లు అలసత్వం వాహించడం పట్ల ఎమ్మెల్యే నాయిని అసహనం వ్యక్తం చేశారు. కాజీపేట లో ఉన్న అన్ని డివిజన్ లపై ప్రత్యేక దృష్టి ఉంటుందని అన్నారు.రానున్న రోజుల్లో బస్తీ బాట ద్వారా నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ లు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లు సయ్యద్ విజయ్ శ్రీ, మాజీ కార్పొరేటర్లు అబుబకర్, సుంచు అశోక్, గుంటి కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకుస్, డివిజన్ అధ్యక్షులు అస్గర్,నాయకులు సీరిల్ లారెన్స్, మానస మధు, పసునూరి మనోహర్, ఇప్ప శ్రీకాంత్, పాలడుగుల ఆంజనేయులు, పోగుల సంతోష్, బుర్ర బాబు రావు,బిలాల్, విజయ్, శ్రీను,దువ్వ రాజు అధికారులు ఆర్డీఓ రమేష్ రాథోడ్, ఎమ్మార్వో భావ్ సింగ్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు పథకాల అమలు సర్వే పరిశీలన

**సంక్షేమ పథకాల సర్వే పారదర్శకంగా పూర్తి చేయాలి**

**పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించాలి**

**భాగిర్తిపేటలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి**

రేగొండ,జనవరి 16,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు పథకాల సర్వేను మండలంలోని భాగిర్తిపేట, దుంపిల్లపల్లి గ్రామంలో గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ఎంపీడీవో వెంకటేశ్వరరావు తో కలిసి పరిశీలించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలో భాగంగా నాలుగు పథకాల సర్వేను భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాలలో డోర్ టు డోర్ సర్వేను చేపట్టారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల సర్వే పారదర్శకంగా పూర్తీ చేయాలని సూచించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి రైతు భరోసా,రేషన్ కార్డులకు సంబంధించినవారి వివరాలు సేకరిస్తున్నామని,రైతు భరోసా పథకంలో భాగంగా సేద్యంకు పనికి వచ్చే భూములను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నామని, నాలా కన్వర్షన్ ,గుట్టలు, సేద్యం కు వీలు పడని భూములను పరిగణనలోకి తీసుకోవడం లేదని తెలిపారు.అలాగే ప్రభుత్వ నుండి వచ్చే పథకాలను అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా ఎలాంటి పక్షపాతం లేకుండా అందించాలన్నారు. ప్రజా పాలన దరఖాస్తులో ఎవరైతే రేషన్ కార్డు





అవసరమని ఎంపిక చేసుకున్నారో వారి ఎంపిక పూర్తయిందని, ఎంపికైన జాబితా ప్రకారం వారి ఇంటింటికీ వెళ్లి వారి యొక్క ఆర్థిక స్థితిని అంచనా వేసి తుది జాబితా పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు ఈ నెల 20వ తేది లోపు పూర్తి చేస్తామని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరావు, ఏఈఓ గోవర్ధన్,జూనియర్ అసిస్టెంట్ గుర్రం రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్,భాగిర్తిపేట,దుంపిల్లపల్లి కారోబార్లు సూర రాములు, పేరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వంలోని ప్రతి పేదవాడికి పక్కా ఇండ్లు నిర్మిస్తుంది







## ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ఇందిరమ్మ నమూనా ఇళ్లకుశంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నెల్లికుదురు జనవరి 16 మేజర్ న్యూస్(సూర్య) గత ప్రభుత్వంతో పేదప్రజలు విసుగుచేంది కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడికిఇందిరమ్మఇండ్లుఅందుతాయనే ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించుకున్నారనివారి నమ్మకాన్ని నిలబెడుతూ ప్రభుత్వంఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నారని మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయఆవరణంలో ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగాఇందిరమ్మ నమూనా ఇండ్లకుభూమి పూజ చేసి,శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసినఅభ్యర్థులను ఎంపిక చేసిదశలవారీగామొదటగా ఇండ్ల స్థలం ఉన్నవారికిబీసీలకు 5 లక్షల రూపాయలు,ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షల రూపాయలుప్రభుత్వం మంజూరుచేస్తుందని అన్నారు. ఎన్నికలసమయం లో ఇచ్చిన హామీల ప్రకారంరాష్ట్రప్రభుత్వం ఒకదాని తర్వాత ఒకటి చేస్తూప్రతి వాగ్దానాన్ని నిలబెట్టుకుంటుందనిఅన్నారు. ప్రతిపక్షాల మాటలు విని ఎవరు అధైర్య పడవద్దు అని,ఎవరైనా డబ్బులు అడిగితే 8328473007నెంబర్ నిసంప్రదించి ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోతహసిల్దార్ కోడి చింతల రాజు,ఎంపీడీవో బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఎదల్ల యాదవరెడ్డి,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్,మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్,ఎంపీ ఓ పద్మ,పంచాయతీ కార్యదర్శి రాజేష్,నాయకులు పులి వెంకన్న,నెలకుర్తి వెంకటరెడ్డి,జిలకర యాలాద్రి,మద్ది రాజేష్,వెన్నం క్రాంతిఓ బి సి మండల నాయకులుఆకుల నరసయ్య,యూత్ నాయకులుపెరుమాండ్ల సమరం, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులుతదితరులు ఉన్నారు.

# నర్సంపేట పట్టణ అభివృద్ధికి గ్రహణం

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధుల ఎక్కడ




**మాజీ రాష్ట్ర రైతు సమన్వయ సమితి**

**డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి**

నర్సంపేట, జనవరి 16, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట పట్టణాభివృద్ధికి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతో నర్సంపేట అభివృద్ధి ప్రణాళికలు చేస్తే ఇప్పుడు ఆ నిధులను రద్దు చేసి అభివృద్ధికి గ్రహణం పట్టేలా చేశారు అన్నారు మాజీ రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయల రవీందర్ రెడ్డి. సార్వత్రిక ఎన్నికల ముందు టఫ్ అండ్ కో నిధుల నుండి 40 కోట్ల రూపాయలు తీసుకొచ్చారు అట్టి నిధులతో పట్టణంలో నూతన సైడ్ డ్రైనేజీ నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం ఆలస్యంగా చేపట్టారు అన్నారు. గురువారం రోజున బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ అధ్యక్షతన పార్టీ వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నర్సంపేటకు మెడికల్ కళాశాల, జిల్లా ఆస్పత్రి నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశాడని పాకాలకు రంగయ్య చెరువుకు గోదావరి నీళ్లు తీసుకువచ్చి నర్సంపేట నియోజకవర్గం లోనీ గొలుసుకట్టు చెరువులు ఉగాది రోజున మత్తడి పడుతున్నాయంటే , సంవత్సరంలో రెండు పంటలు పండుతున్నాయని అంటే పెద్ది చేసిన కృషి వల్లేనే అని గుర్తు చేశారు.మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ టఫ్ అండ్ కో నిధులు నుండి అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ పట్టణంలో కొన్ని వాటిలో మాత్రమే పనులు చేపిస్తున్నారని ఒకటవ వార్డు నుండి తొమ్మిదవ వార్డు కేటాయించిన సుమారు 16 కోట్ల విలువ గల పనులను రద్దుచేసి తన సొంత ఎజెండా వ్యక్తిగత స్వార్థం కోసం అట్టి పనులను డైవర్ట్ చేయడం సరికాదని దీన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్ , పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నుముద్దుల శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్లు రుద్ర మల్లీశ్వరి ఓం ప్రకాష్ ,నాగిశెట్టి పద్మ ప్రసాద్, ఎండి పాషా రాయిడు కీర్తి దుష్యంత్ రెడ్డి ,గందె పద్మా చంద్రమౌళి దేవుజు తిరుమల సదానందం రామ సాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి ,బాణాల ఇందిర రాంబాబు ,పట్టణ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇర్ఫాన్, వార్డ్ అధ్యక్షులు బాబు, నాగిరెడ్డి, సాలన్న, దుగ్యాల రాజు దొంగల సురేష్ పెరమండ్ల ప్రభాకర్ రెడ్డి, ఆబోతు రాజు యాదవ్ ,నాయిని వేణు ,నరేందర్ రచ్చ రఘు, సాంబయ్య ,రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి, పెరమండ్ల రవి, బండి ప్రవీణ్, మేడిద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



భీమదేవరపల్లి, జనవరి 16(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల జర్నలిస్ట్ యూనియన్ 2025 క్యాలెండర్ కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం ఆవిష్కరించారు. మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో అధికారులు, నాయకుల సహకారంతో అందమైన క్యాలెండర్ రూపొందించారు. కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాల కమిటీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఆలయ కార్యనిర్వహణాధికారి పి. కిషన్ రావు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. క్యాలెండర్ రూపొందించడంలో సహకరించిన అధికారులు, నాయకులు, కళాశాలలు పాఠశాల యాజమాన్యం, ఇతర ప్రముఖులకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టులు ఐక్యంగా పనిచేసి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# కార్యకర్తల కుటుంబాన్ని పరామర్శించిన నెహ్రూ నాయక్





డోర్నకల్ జనవరి 16: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు నెహ్రూ నాయక్ పర్యటించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాన్ని పరామర్శించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామసహాయం వర్ధరెడ్డి ఇటీవలే కాలు ప్యాక్చర్ కావడంతో వారిని పరామర్శించి డోర్నకల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల.రాజు నాయనమ్మ ఇటీవల మరణించిగా వారి కుటుంబానికి పరామర్శించారు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న మార్గం వరదయ్య ను పరామర్శించారు ఈ కార్యక్రమంలో డోర్నకల్ మండల అధ్యక్షులు డిఎస్ జగదీష్ డోర్నకల్ మండల నాయకులు అనంతుల ఉపేందర్ గౌడ్,పందిరి ఉపేందర్,గందసిరి శ్రీకాంత్, బలపోయినా వీరబాబు,వెంకన్న,లజర్, వీరన్న,నాగేష్,శ్రీరాములు, మల్లేష్,భరత్,సందీప్,తదితరులు పాల్గొన్నారు

**జీవితం విలువ తెలుసుకో**

**జాగ్రత్తగా వాహనము నడుపుకో**



నర్సంపేట, జనవరి 16, మేజర్ న్యూస్ (సూర్య): ముగ్దంపురం గ్రామంలో రోడ్డు భద్రత నియమాలపై కళాజాత నిర్వహించిన నెల్లుట్ల సుమన్ నర్సంపేట టిఎస్-ఎస్ టీం . గురువారం రోజున ముగ్దంపురం గ్రామంలో రోడ్డు భద్రత నియమాలను పాటించి హెల్మెట్లు ధరించి వేగాన్ని తగ్గించి బైకు మరియు కారు జాగ్రత్తగా నడిపితే ఎటువంటి ప్రమాదాలు జరగవని లేకపోతే ప్రాణాలు కోల్పోయి కుటుంబాలకు దూరమై మన తల్లిదండ్రులు అనాథలవుతారని పాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచారు. బైకు కానీ కారు గాని తప్పకుండా లైసెన్స్ తీసుకోవాలని ఇన్సూరెన్స్ ఉంటేనే మన కుటుంబాలకు భద్రత ఉంటుందని మనకు జీవితానికి భద్రత ఉంటుందని తెలిసే విధంగా పాటలు పాడారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే పోలీస్ శాఖ ద్వారా జరిమానాలు అదేవిధంగా శిక్షణ కూడా అర్హులవుతారని ఈ విషయాలను ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ,అధికారులు, గ్రామ ప్రజలు యువకులు, కళాజాత తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు నెల్లుట్ల సుమన్ టీం ఆధ్వర్యంలో గాదెపాక బాబు, యోచన తాళ్ల సునీల్ ,పడిదం రాజేందర్ ,బరిగల రవీందర్ పాల్గొన్నారు.

## మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సిఐ



మొగుళ్లపల్లి జనవరి 16 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ను గురువారం చిట్యాల సిఐ మల్లేష్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో సిబ్బందిని వారు చేస్తున్న డ్యూటీలను అడిగి తెలుసుకున్నారు. డ్యూటీకి సంబంధించిన సలహాలు సూచనలు సిబ్బందికి ఇచ్చారు. 100 డయల్ విషయంలో బ్లూ కోల్ట్ సిబ్బంది ఆలస్యం చేయవద్దన్నారు. వివిధ కేసుల్లో పెండింగ్ కేసుల గురించి ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ కి సంబంధించిన రికార్డులను, వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనా లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మొగులపల్లి ఎస్సై బి అశోక్,సిబ్బంది కృష్ణ,సారంగాపాణి,విజయ్, రవి పాల్గొన్నారు.

### గుడుంబా స్థావరాలపై పోలిసుల దాడులు

డోర్నకల్ జనవరి 16: మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల డోర్నకల్ మండలంలోని కొత్తతండా, సాదుతండా మరియు మన్నెగూడెం గ్రామాలలో సారాయి స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించడం జరిగింది.21 లీటర్లు సారాయి,1000 లీటర్ల బెల్లంపానకం,25 %నస్త్రం% బెల్లం స్వాధీనం చేసుకున్నారు వాంకుడోతూ సేవియా,అంగోతు.బిచ్చు,బానోత్.సంతోష్,అంగోతు .భద్రమ్మ,పుట్ట నాగరాజు పై ముద్దాయిలపై కేసు నమోదు చేసి, తాసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది.ఇట్టి దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు అశోక్,మౌనిక,కిరీటి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దీన స్థితిలో వృద్ధురాలు స్పందించిన పోలీసులు



భీమదేవరపల్లి, జనవరి 16(మేజర్ న్యూస్ సూర్య):హుస్నాబాద్ గాంధీ చౌరస్తాలో గత మూడు రోజులుగా వడ్లకొండ కొమురవ్వ అనే వృద్ధురాలు తిండి లేక, చలికి వణుకుతూ దీన స్థితిలో రోడ్డుపై బతుకుతుంది. భీమదేవరపల్లి మండలం బొల్లోనిపల్లి కి చెందిన వృద్ధురాలికి ఒక కొడుకు, కూతురు ఉన్నట్లు తెలుస్తోంది. కొడుకు చేయి చేసుకోవడంతో ఇల్లు వదిలి వచ్చినట్లు వృద్ధురాలు చెబుతుంది. స్థానిక కౌన్సిలర్ గూళ్ళ రాజు పోలీసులకు సమాచారం అందించడంతో హెడ్ కానిస్టేబుల్ మొగిలి, కానిస్టేబుల్ దూద్య నాయక్ స్వంత ఖర్చుతో వృద్ధురాలని స్వగ్రామానికి చేర్చారు. వృద్ధురాలి పట్ల మానవత్వం చాటుకున్న పోలీసులను స్థానికులు అభినందించారు.

# జాతరలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు భేష్








### జాతర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచిన పంచాయతీ సిబ్బంది

### 200 మంది సిబ్బంది నిరంతర సేవలు

భీమదేవరపల్లి/జనవరి 16(మేజర్ న్యూస్ సూర్య):ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల జాతరలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి. లక్షలాదిమంది భక్తులు వీరన్న దర్శించుకోవడానికి రాగా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి భేష్ అనిపించుకున్నారు. ఈనెల 10 న వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా, రేపు నిర్వహించబోయే అగ్నిగుండాలతో జాతర ముగుస్తుంది. వివిధ జిల్లాల నుంచి వీరన్న జాతరకు భక్తులు తరలివచ్చి మొక్కులు సమర్పించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో, జాతర పరిసరాలు చెత్తతో నిండాయి. వీటివల్ల పారిశుద్ధ్యం లోపించి భక్తులు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. అయితే పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం జాతర పరిసర ప్రాంతాల్లో తిరిగి చెత్త, వ్యర్థాలు లేకుండా శుభ్రం చేశారు. తమ బాధ్యతలు నిర్వర్తించడంలో పారిశుద్ధ్య కార్మికులు ఎక్కడ అలసత్వం వహించలేదు. పారిశుద్ధ్యం పరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టారు.

**200 మంది సిబ్బందితో జాతరలో సేవలు**

భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం నేతత్వంలో భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండల పంచాయతీ అధికారులు నాగరాజు, రవిబాబు, ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్ పర్యవేక్షణలో 178 మంది పారిశుద్ధ్య సిబ్బంది, 42 మంది పంచాయతీ కార్యదర్శులు జాతరలో సేవలందించారు. ఆలయావరణాన్ని 3 జోన్లు, 9 సెక్టర్లుగా విభజించారు. ప్రతి సెక్టార్ కు ఒక పర్యవేక్షుకుడి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు పనిచేశారు.10 ట్రాక్టర్లు, 6 ఆటో ట్రాలీలతో చెత్తను సేకరించి కొత్తకొండ, ముస్తఫాపూర్, చంటయ్యపల్లి డంపింగ్ యార్డులలో వేశారు. జాతరకు లక్షలాదిమంది భక్తులు హాజరైనప్పటికీ ఎక్కడా పారిశుద్ధ్యం లోపించకుండా సిబ్బంది సేవలు అందించారు. కొత్తకొండ జాతరలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమోఘం అని, ఈ సందర్భంగా పలువురు ప్రశంసిస్తున్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ



హసన్పర్తి, జనవరి 16, మేజర్ న్యూస్ (సూర్య). హసన్పర్తి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాతికేయలు చెన్నూరి రవి తండ్రి చెన్నూరి రాజమౌళి గారు రోడ్డు ప్రమాదంలో మూడు రోజుల కింద మృతిచెందగా వారి కుటుంబాన్ని గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పరామర్శించి సానుభూతి తెలియజేసినారు. వారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విసం సురేందర్ రెడ్డి మాజీ దేవస్థానం చైర్మన్లు జన్ను రవీందర్, ఆరెల్లి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ పుల్లా రవీందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శీలం రమేష్, పెద్దమ్మ నర్సిరాములు, మేకల ఆనంద్, వేల్పుల సాంబయ్య, వల్లాల గంగన్న తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో ప్రారంభమైన సర్వే



శాయంపేట, జనవరి 16, ( సూర్య న్యూస్ ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల వంటి నాలుగు పథకాలు ఈ నెల 26న ప్రారంభించనున్న నేపథ్యంలో గురువారం మండలంలోని హుసెన్పల్లి, జోగంపల్లి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రజల యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ఆసుపత్రిలోఉన్న సాయికుమార్‌ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల



నెల్లికుదురు జనవరి 16 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోనిప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందనిబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్లయాదవరెడ్డిఅన్నారు.గురువారంమండలం లోని బ్రాహ్మణ కొత్త పెల్లి గ్రామానికి చెందినపొట్టకార్ల సాయికుమార్ ఇటీవల బైక్ యాక్సిడెంట్ అయి మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డిబాధితుడు సాయికుమార్ ని పరామర్శించి,వైద్యులతో మాట్లాడుతు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.అనంతరంమండలంలోని వావిలాల గ్రామంలో మాజీ ఎంపీపీకాంగ్రెస్ సీనియర్ నాయకులుగోగుల మల్లయ్యఅనారోగ్యంతో బాధపడుతుంటేవారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించినారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందనిభరోసా కల్పించారు.పరామర్శించిన వారిలో మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మదనతుర్తి మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు సుందర్ నాయక్,మునిగలవీడు గ్రామ పార్టీ అధ్యక్షులువెంకటేష్,యువజన కాంగ్రెస్ నాయకులుజగన్ బాబు,బ్రాహ్మణ కొత్త పెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులుపిట్టల మురళి,మండల ప్రచార కార్యదర్శి సతీష్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు



వరంగల్ టౌన్, జనవరి 16, మేజర్ న్యూస్ సూర్య, వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాముల మార్కెట్ పరిధిలోని బాలాజీ నగర్, ఏనుమాముల , సుందరయ్య నగర్ ఎస్సార్ నగర్ చెందిన లబ్ధిదారులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్, సీనియర్ నాయకులు సౌరం అభిలాష్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్, ఎనుమాముల గ్రామ అధ్యక్షుడు సౌరం చిన్ని, సుందరయ్య నగర్ గ్రామ అధ్యక్షుడు త్రికోవేల శీను, ఎన్టీఆర్ నగర్ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, ఎస్సార్ నగర్ గ్రామ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్, బాలాజీ నగర్ గ్రామ అధ్యక్షుడు కడెం కుమార్, పురాణం రవి, సౌరం ప్రభాకర్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు

## హసన్ పర్తి మండల బిజెపి అధ్యక్షులుగా మారం తిరుపతి యాదవ్ నియామకం.



హసన్పర్తి, జనవరి 16, మేజర్ న్యూస్ (సూర్య).భారతీయ జనతా పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షులుగా హసన్ పర్తి మండల కేంద్రంనకు చెందిన మారం తిరుపతి యాదవ్ ఎన్నికైనట్లు రాష్ట్ర బిజెపి సంస్థ గత ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ ఆదేశం మేరకు వరంగల్ జిల్లా బిజెపి ఎన్నికల అధికారి వేముల నరేందర్ రావు గురువారం ప్రకటించారు. సంస్థ గత ఎన్నికలలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఎన్నికలు నిర్వహించారు. హసన్పర్తి మండలకేంద్రంకు చెందిన మారం తిరుపతి యాదవ్ గతంలో 66వ డివిజన్ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఆయన గతంలో జరిగిన వరంగల్ కార్పొరేషన్ ఎలక్షన్స్ , %మీాజ%, వర్ధన్నపేట శాసన సభ, వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో పార్టీ అభ్యర్థి విజయానికై కృషి చేశారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. మండల అధ్యక్షులుగా నా నియామకమునకు సహకరించిన బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాజిపేట జంక్షన్ రైల్వే మైదానం లో ప్రారంభమైన రైల్వే ఉద్యోగుల క్రికెట్ పోటీలు



కాజిపేట జనవరి16 మేజర్ న్యూస్ (సూర్య) గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ కాజీపేట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో భాగంగా బెల్లంపల్లి లోకో పైలట్ జట్టు మరియు ఆపరేటింగ్ 2 జట్టుల మధ్యల క్రీడలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సౌత్ సెంట్రల్ రైల్వే ఎస్సీ, ఎస్టీ, అసోసియేషన్ సికింద్రాబాద్ డివిజనల్ ప్రెసిడెంట్ బి. వీరన్న విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి క్రీడను ప్రారంభించడం జరిగింది. ఇందులో బెల్లంపల్లి లోకో పైలట్ జట్టు 152 ల పరుగులు చేసి విజయం సాధించగా. మధ్యాహ్నం జరిగిన సి%ఒ%డబ్ల్యూ సికింద్రాబాద్ వారియర్స్ జట్టు మరియు ఎమినిటీస్ వరంగల్ జట్టుల మధ్య పోటీని నిర్వహించుటకు ముఖ్యఅతిథిగా సౌత్ సెంట్రల్ రైల్వే ఓబీసీ సికింద్రాబాద్ డివిజనల్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్ విచ్చేసి టాస్ వేసి క్రీడను ప్రారంభించారు. ఇందులో సి%ఒ%డబ్ల్యూ సికింద్రాబాద్ వారియర్స్ జట్టు విజయం సాధించింది. అతిథులు గా వచ్చిన వీరన్న మరియు రేండ్ల రమేష్ క్రీడలను ఉద్దేశించి మాట్లాడుతూ రైల్వే ఉద్యోగుల మానసిక ఉల్లాసం కోసం రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ కమిటీ కాజీపేట వారు నిర్వహిస్తున్న పోటీలు అభినందనీయమని, రైల్వే లో ఉన్న అన్ని కార్మిక సంఘాలను మరియు అసోసియేషన్ల ఇనిస్ట్యూట్ కమిటీ గౌరవించి అందర్నీ ఆహ్వానించి ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ.బి.సి ఇంజనీరింగ్ బ్రాంచ్ సెక్రటరీ పి. అనిల్ కుమార్, డి ఇ సి సభ్యులు కంచు రాజు, ఆర్ ఎల్ ఎమ్ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ ఏ. అశోక్ తోపాటు రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ కమిటీ సెక్రెటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ ఎమ్. రాజయ్య, కోశాధికారి గిరిమెట్ల రాజేశ్వరరావు, కల్చరల్ విభాగాల ఇంన్చార్జి: ధారావత్ రఘు, క్రికెట్ క్రీడల విభాగం ఇంన్చార్జి పి. ప్రశాంత్, కమిటీ సభ్యులు ఎస్. ప్రవీణ్, పి. రవి కిరణ్, సుంచు ప్రశాంత్ పాల్గొన్నారు.

# వర్గీకరణ జరిగే వరకు ఉద్యమిద్దాం



**- మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల వర్గీకరణ పోరాటానికి పార్టీలకు అతీతంగా మాదిగలు తరలిరావాలి**

**- ఈనెల 20వ తేదీన హనుమకొండ జిల్లాలో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల సన్నాహక మహా ప్రదర్శన ను విజయవంతం చేయాలి**

**- మండలంలో వివిధ పార్టీలలో ఉన్న బీసీ నాయకుల మద్దతు కూడగట్టాలి**

**ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మంద రాజు మాదిగ**

కమలాపూర్ జనవరి 16 మేజర్ న్యూస్ సూర్య ఎస్సీ సామాజిక వర్గంలో ఏబిసిడి వర్గీకరణ జరగాలని మందకృష్ణ మాదిగ 30 ఏళ్లుగా చేస్తున్న పోరాటం చివరి దశకు చేరుకుందని ఎంఎస్పి రాష్ట్ర నాయకులు హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ మంద రాజు మాదిగ అన్నారు. గురువారం కమలాపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ముత్యాల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు వర్గీకరణ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి నోరు మెదపడం లేదని అన్నారు. దేశంలోనే వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం గా తెలంగాణ ఉంటుందని నిండు శాసనసభలో తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలన్నారు. ఎస్సీ వర్గీకరణ కోరడం సబబేనని మేధావులు సైతం మద్దతు తెలుపుతూ సమావేశాలు నిర్వహిస్తున్నారని అలాంటి మేధావుల పై మాలలు విషం చిమ్ముతున్నారని అన్నారు. మందకృష్ణ మాదిగ వర్గీకరణ పోరాటానికి సబ్బండ వర్గాల ప్రజల మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వర్గీకరణ అంశంపై ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7 న హైదరాబాదులో వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శనను నిర్వహిస్తున్నారని అన్నారు. వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో వెయ్యి గొంతులు లక్ష డప్పుల సన్నాహక మహా ప్రదర్శన నిర్వహిస్తున్నారని తెలిపారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఈనెల 20 వ తేదీన జరుగు సన్నాహక మహా ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని ఈ కార్యక్రమానికి కమలాపూర్ మండలంలో ఉన్న మాదిగ జాతి బిడ్డలంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వర్గీకరణకు సానుకూలంగా కమలాపూర్ మండలంలో వివిధ పార్టీలలో ఉన్న బీసీ నాయకుల మద్దతు కూడగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజు మాదిగ, ఎమ్మెస్పి జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ, ఎమ్మెస్పి జిల్లా నాయకులు నద్దునూరి ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చెరిపెల్లి ఉపేందర్ మాదిగ, ఇసంపెల్లి రమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాజు కుమార్ మాదిగ, ఆకునూరి సాంబయ్య మాదిగ, పుల్ల శ్రీనివాస్ మాదిగ, ఇసంపల్లి ఐలయ్య మాదిగ, అంకిళ్ల సారయ్య మాదిగ, వక్కల రాజు మాదిగ, నాగరాజు మాదిగ, రాజమల్లు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



మొగుళ్ళపల్లి జనవరి 16 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని స్థానిక కేశవ హైస్కూల్లో గురువారం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు వెలగొండ రాజేంద్రప్రసాద్ హాజరై మాట్లాడుతూ పద్మశాలీలు ఐక్యంగా ఉండాలని రాజకీయంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుల బంధువులు చిలుకమారి సదానందం, కనుకుంట్ల రాజవీరు, వెల్దండిచంద్రబోస్, కనుకుంట్ల సర్వేశం, పెండెం రాజేందర్,చిలకమారి శ్రీనివాస్ చిలకమారి ప్రసాద్, వీరన్న ,మల్లేశం, నాగరాజు ,శ్రీనివాస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.